TGTEL/25/A4348

# దిశ పవర్

నిజం మా బలం ప్రజలే మా శక్తి

TGTEL/25/A4348
దిశ పవర్
నిజం మా బలం ప్రజలే మా శక్తి
న్యూస్
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్
రాష్ట్రంలో జిల్లాల,
మండల వారీగా
రిపోర్టర్లు కావలెను..
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం...
కొత్తవారికి అవకాశం...
నిజాన్ని నిర్భయంగా రాసే సత్తా మీ లో ఉందా..
వెంటనే సంప్రదించండి...
9948686969 | 7095686969
నిజమైన జర్నలిజం... సమాజ మార్పుకు తొలి అడుగు...

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక:281 పేజీలు:08 సోమవారం19 అక్టోబర్ 2026




## ఆధార్ వినియోగదారులకు

# గుడ్‌న్యూస్..

## ఈ-మెయిల్ అప్‌డేట్ ఉచితం!

**దిశ పవర్ డెస్క్** ఆధార్ కార్డు ఉన్నవారికి ముఖ్యమైన సమాచారం. ఆధార్ వివరాలను అప్‌డేట్ చేసుకునే విషయంలో యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐడీఏఐ) ప్రత్యేక సదుపాయాన్ని అందిస్తున్నట్లు సమాచారం. ఆధార్ అధికారిక మొబైల్ యాప్ ద్వారా ఈ-మెయిల్ ఐడీని అప్‌డేట్ చేసుకునే సేవను 2026 డిసెంబర్ 31 వరకు ఉచితంగా పొందవచ్చని తెలుస్తోంది. గతంలో ఈ సేవ కోసం రూ.75 చెల్లించాల్సి ఉండగా, ప్రస్తుతం ప్రత్యేక రాయితీని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొంటున్నారు. ఈ ప్రత్యేక రాయితీ 2026 జూలై 1 నుంచి డిసెంబర్ 31 వరకు అమల్లో ఉంటుందని సమాచారం. అయితే, ఈ ఉచిత సేవ ఆధార్ అధికారిక మొబైల్ యాప్ ద్వారా ఈ-మెయిల్ వివరాలను అప్‌డేట్ చేసుకునే వారికి మాత్రమే వర్తిస్తుంది. ఇతర మార్గాల్లో అప్‌డేట్ చేసుకునే వారికి ఇదే రాయితీ వర్తిస్తుందని భావించకూడదు. ఆధార్ కార్డుకు ఇప్పటివరకు ఈ-మెయిల్ ఐడీని అనుసంధానం చేయని వారు, పాత ఈ-మెయిల్ ఐడీని మార్చుకోవాలనుకునే వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. ఆధార్‌తో సరైన సంప్రదింపు వివరాలు అనుసంధానించి ఉండటం వల్ల సంబంధిత సమాచారం పొందేందుకు వీలవుతుంది. అవసరమైనప్పుడు ఆధార్ అధికారిక మొబైల్ యాప్‌ను ఉపయోగించి అప్‌డేట్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు.



## ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల

# బతుకమ్మ వేడుకలు

**దిశ పవర్ డెస్క్ హైదరాబాద్:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ తీరాన ట్యాంక్‌బండ్‌పై ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలు పండుగ శోభను సంతరించుకున్నాయి. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, మహిళల ఆటపాటలు, తెలంగాణ జానపద కళారూపాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఆయన సతీమణి జానకి, మంత్రి సీతక్క ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రముఖ సినీ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక దంపతులు సైతం పాల్గొని వేడుకలకు మరింత సందడి తీసుకొచ్చారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కళాకారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ రాష్ట్ర సంస్కృతికి, ప్రకృతితో మానవ సంబంధానికి ప్రతీకగా నిలుస్తుంది. పూలను పూజిస్తూ, సంప్రదాయ పాటలు పాడుతూ మహిళలు బతుకమ్మ చుట్టూ ఆడిన ఆటపాటలు పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చాయి. హుస్సేన్ సాగర్ తీరాన నిర్వహించిన ఈ వేడుకలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పాయి. రాష్ట్ర పండుగల వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు, భావితరాలకు తెలంగాణ వారసత్వాన్ని అందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో

# ఏజెంట్ల పాత్ర కీలకం

**దిశ పవర్ డెస్క్** సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను బాధ్యతాయుతంగా నిర్వహించడంలో బూత్ స్థాయి ఏజెంట్ల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా సంబంధిత ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కుకు విశిష్టమైన స్థానం ఉందని, దాని పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## ఒక చేత్తో ఉచిత ప్రయాణం..

# మరో చేత్తో డబుల్ దోపిడీ

**దిశ పవర్ డెస్క్ హైదరాబాద్:** బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సుల పేరుతో టికెట్ ఛార్జీలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు రూ.230 ఉన్న టికెట్‌ను రూ.400కు పెంచడం, మహబూబ్‌నగర్ నుంచి ఎంజీబీఎస్‌కు ఛార్జీలు పెంచడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెగ్యులర్ బస్సులను తగ్గించి, ప్రత్యేక బస్సుల పేరుతో అధిక ఛార్జీలు వసూలు చేయడం ప్రజాపీడనమని మండిపడ్డారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తూ, పురుషులపై అదనపు భారం మోపడం వల్ల కుటుంబాలకే ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే పెంచిన ఛార్జీలను తగ్గించి, సాధారణ బస్సులను యథావిధిగా నడపాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.





## రావులపల్లి రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

**రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు దిశ పవర్ శంకర్‌పల్లి:** రావులపల్లి రోడ్డు పనులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పరిశీలించారు. రోడ్డు పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు పనుల పురోగతిని పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంపై రావులపల్లి గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కాలే యాదయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మండలం పి ఏ సి ఎస్ చైర్మన్ బొల్లారం వెంకటరెడ్డి, , రావులపల్లి కలాన్ సర్పంచ్ సువర్ణ కృష్ణమూర్తి, వెంకట రెడ్డి , ఉపసర్పంచ్ బొజ్జ సరిత వెంకట్ రెడ్డి,ఆలం ఖాన్, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డివార్డు సభ్యులు సుప్రజా శ్రీకాంత్ రెడ్డి, మీనా మల్లేష్, ఉత్తరపల్లి ప్రభాకర్, పట్నం శ్రీనివాస్ (రాజు), గద్దె సురేష్, అమ్జాద్, సభ్యురాలు సునీత, సద్దాం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రోడ్డు పనులు త్వరగా పూర్తయితే గ్రామ ప్రజలకు రాకపోకల్లో సౌకర్యం కలుగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## 20 నాడే దసరా పండుగ

**రాయపర్తి, అక్టోబర్ 18 దిశ పవర్( దొంతరబోయిన అనిల్ ముదిరాజ్ )** అక్టోబర్ 20 వ తేదీన దశమి మరియు శ్రావణ నక్షత్రం ఉండటం వలన మంగళవారం మధ్యాహ్నం 3:00 గంటలకు విజయదశమి దసరా పండుగ జరుపుకోవాలని వేద పండితులు పరాశరం సుదర్శన చారి ' దిశ పవర్ ' న్యూస్ కు తెలియజేశారు,




## క్రెస్కో డిఫెన్స్ కాలనీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**దిశా పవర్ శంకర్‌పల్లి:** సింగాపూర్ గ్రామ శివారులోని క్రెస్కో డిఫెన్స్ కాలనీలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి.కాలనీకి చెందిన మహిళలు సంప్రదాయ చీరల్లో అందంగా ముస్తాబై పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలు వేస్తూ సంబరాలు జరుపుకున్నారు.మహిళలందరూ ఒక్కచోట చేరి పెద్ద బతుకమ్మలను మధ్యలో ఉంచి చుట్టూ తిరుగుతూ ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం ఒకరికొకరు బతుకమ్మ శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ వేడుకల్లో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

## ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధిస్తుంది

**తెదేపా ఏలూరు జిల్లా పరిశీలకులు,ఎమ్మెల్సీ పంచుమర్తి. అనురాధ ,రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం. శ్రీనివాస్‌లి( దిశ పవర్ న్యూస్ కుక్కునూరు రిపోర్టర్ 18 )** మున్సిపల్,జడ్పీ టీసీ,స్థానిక ఎన్నికల్లో తెదేపా తరుపున బరిలోకి దిగిన ప్రతి అభ్యర్థి అఖండ విజయం సాధిస్తారని ఏలూరు జిల్లా పరిశీలకులు,ఎమ్మెల్సీ పంచుమర్తి. అనురాధ పేర్కొన్నారు.కుక్కునూరు మండల కేంద్రంలో ఆదివారం జరిగిన పార్టీ చేరికల్లో భాగంగా అనూరాధతో పాటు రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ , పోలవరం నియోజకవర్గ ఇంచార్జి బొరగం. శ్రీనివాస్ ముఖ్య అతిథిలుగా పాల్గొని మాట్లాడారు.గత సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా కేవలం 11 సీట్లకే పరిమితమై ప్రతిపక్ష హోదాని కూడా దక్కించుకోలేకపోవడం సిగ్గు చేటుని విమర్శలు గుప్పించారు.ఈ సారి ఎన్నికల్లో వైకాపా తరుపున పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా దొరకని పరిస్థితి రాష్ట్రంలో దాపురించిందని ఆరోపించారు. వైకాపాను ఛీ కొట్టి సైకో జగన్ రౌడీయిజానికి ప్రజలే కళ్లెం వేస్తారని విమర్శించారు.తెదేపా తోనే ప్రజలకు సంక్షేమం చేకూరి రాష్ట్రంలో సుభిక్ష పాలన సాధ్యపడుతుందని న్నారు.ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి కూటమి ప్రభుత్వం సత్తా చాటాలని పిలుపునిచ్చారు.అనంతరం కుక్కునూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ ఎంపీపీ చేబ్రోలు గీత వాణి మరియు సుమారు 400 కుటుంబాలు వైయస్సార్సీపి పార్టీనీ వీడి తెదేపా లోకి చేరారు. కుక్కునూరు మండల అధ్యక్షుడు ములిశెట్టి. నాగేశ్వరరావు జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు





## శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలి:

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారు కుత్బుల్లాపూర్ దిశ పవర్ 18( భక్తుల శ్రీనివాస్ గౌడ్ )**కుత్బుల్లాపూర్: శరన్నవరాత్రి ఉత్సవాల



సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గిరి నగర్, రంగారెడ్డి నగర్, చింతల్, గణేష్ నగర్ డివిజన్లలో పలు దుర్గాదేవి మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారు సందర్శించి దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరి కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం మండపాల కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండపాల నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా

## బంధన్ పల్లి తండా ప్రజలకు డీజే బాక్స్ సెట్ ను అందించినఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పీ ఎస్ ఆర్

**రాయపర్తి, అక్టోబర్ 18 దిశ పవర్( దొంతరబోయిన అనిల్ ముదిరాజ్ )** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బంధన్ పల్లి గ్రామ పరిధిలోని తండాలో ఇటీవల జరిగిన గిరిజన తీజ్ పండుగ వేడుకల్లో స్థానిక ప్రజల విజ్ఞప్తి చేయగా, ఇచ్చిన హామీ ప్రకారం ఆదివారం మధ్యాహ్నం బంధన్ పల్లి తండా గిరిజనులకు ' ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ' ఆధ్వర్యంలో



డీజే బాక్స్ సెట్ ను అందించిన ఎస్ఆర్ఆర్ పౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మాజీ మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్, మండల పార్టీ నాయకులు మాలోత్ వసుందర్, సంధి దేవేందర్ రెడ్డి, ఐరెడ్డి వెంకన్న, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, పెందోట శివ, స్థానిక నాయకుల సర్పంచ్ గుగులోత్ అక్రి రాముజీ నాయక్, మాజీ సర్పంచ్ గుగులోత్ దీప్ల, నాయక్, కొన్నె ప్రవీణ, గుగులోత్ స్వరూప, గోగులోత్ కవిత, పార్టీ ముఖ్య నాయకులు గుగులోత్ వాలు నాయక్, డెక్క అశోక్, చేవ్వా నారాయణ, కూసుంబ సంపత్, చుక్క రమేష్, రసూరి రాజకుమార్, ఎండీ రహిమాన్, బర్ల యాకయ్య, రామచంద్రు, డెక్క యాకయ్య, ఎలుకపెల్లి కుమార్, చెన్నూరి నరేష్, డెక్క నవీన్ తదితరులు పాల్గొన్నారు,

## కుక్కునూరులో టీడీపీకి భారీ ఊపు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో కుక్కునూరు వైసీపీ మాజీ ఎంపీపీ చేబ్రోలు. గీతా వాణి

**(దిశ పవర్ న్యూస్ కుక్కునూరు రిపోర్టర్ అక్టోబర్ 18 )** కుక్కునూరు మండల పార్టీ అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి భారీ చేరికలు లభించాయి. ఏలూరు జిల్లా టీడీపీ స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకురాలు, ఎమ్మెల్సీ పంచుమట్ల అనురాధ , పోలవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు సమక్షంలో వైఎస్ఆర్‌సీపీ పార్టీకి చెందిన సుమారు 300 పైగా కుటుంబాలులి టీడీపీలో చేరారు ఈ సందర్భంగా నాయకులు వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ముందుగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య నాయకులకు మండల సరిహద్దు (బోర్డర్) నుండి కుక్కునూరు వరకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు లిలిభారీ బైక్ ర్యాలీలితో ఘనంగా స్వాగతం పలికారు. దారిపొడవునా పసుపు జెండాల హోరుతో, నాయకుల నినాదాలతో కుక్కునూరు పరిసర ప్రాంతాలు మార్మోగాయి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలు, వివిధ పార్టీల నాయకులు టీడీపీ వైపు చూస్తున్నారని తెలిపారు ఎమ్మెల్సీ పంచుమట్ల అనురాధ ఉ ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు కుక్కునూరు మండలంలో టీడీపీ బలోపేతానికి కార్యకర్తలందరూ ఐక్యంగా కృషి చేయాలని, చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, గ్రామాల్లోని తెలుగుదేశం అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# హైకోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి గా ఎంపికైన మనీషా అనంత్ రెడ్డికి ఘన సత్కారం...

**శాలువాతో సన్మానించి భగవద్గీత అందజేసిన చేవెళ్ల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ న్యాయవ్యవస్థలో తెలుగు బిడ్డ సత్తా – యువతకు స్ఫూర్తిగా మనీషా అనంత్ రెడ్డికి – అభినందనల వెల్లువశంకర్ పల్లి, అక్టోబర్ 16 ( దిశా పవర్):**న్యాయవ్యవస్థలో తన ప్రతిభతో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్న యువ న్యాయవాదిని, హైకోర్టు జూనియర్ జడ్జిగా ఎంపికైన మనీషా అనంత్ రెడ్డి చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.ఆదివారం మహాలింగాపురం గ్రామంలోనీ ఆమె నివాసంలో వెంకటేష్ మనీషా అనంత్ రెడ్డినీ కలిసి, శాలువాతో సత్కరించి, పవిత్ర భగవద్గీత పుస్తకాన్ని బహూకరించి అభినందనలు తెలిపారు. న్యాయం, ధర్మం, సత్యం అనే భగవద్గీత సూత్రాలను ఆమె తన న్యాయ ప్రస్థానంలో పాటించాలని ఆకాంక్షించారు.యువతకు స్ఫూర్తి:ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ… "మనీషా అనంత్ రెడ్డి చిన్న వయసులోనే కష్టపడి చదివి, హైకోర్టు జూనియర్ జడ్జిగా ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం. ముఖ్యంగా బీసీ, మహిళా వర్గాలకు ఆమె ఒక స్ఫూర్తి. ఆడపిల్లలు చదువుకుంటే ఏ స్థాయికి ఎదగగలరో ఆమె నిరూపించారు. న్యాయవ్యవస్థలో తెలుగు బిడ్డగా ఆమె మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, బడుగు బలహీన వర్గాలకు న్యాయం అందించడంలో తనదైన ముద్ర వేయాలని కోరుకుంటున్నాం. ఆమెకు భగవద్గీత ఇవ్వడం వెనుక కారణం ఏమిటంటే, న్యాయమూర్తి ఎప్పుడూ ధర్మాన్ని వీడకూడదు. కృష్ణుడు అర్జునుడికి చెప్పినట్లుగా ధర్మాన్ని నిలబెట్టాలి" అని తెలిపారు.మనీషా అనంత్ రెడ్డి మాట్లాడుతూ… బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ తనను కలిసి సత్కరించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, రాజ్యాంగానికి లోబడి, నిష్పక్షపాతంగా న్యాయం అందిస్తానని హామీ ఇచ్చారు.అభినందనల వెల్లువమనీషా అనంత్ రెడ్డి ఎంపిక పట్ల చేవెళ్ల నియోజకవర్గంలోని న్యాయవాదులు, బీసీ సంఘం నాయకులు, యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఆమెకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.ఈ సత్కార కార్యక్రమంలో బౌరంపేట రామ్మోహన్ రెడ్డి ,పలువురు బీసీ సంఘం నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



# ఎల్ నినో ప్రభావంతో కరువు ముప్పు పొంచి ఉంది

**ప్రతి నీటి చుక్కను ఆదా చేయండి నీటితోపాటు విద్యుత్ ను పొదుపుగా వినియోగించాలి ప్రజలకు శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ పిలుపుశంకర్‌పల్లి: అక్టోబర్ 18: ( దిశా పవర్ ):** నీరు, విద్యుత్ ను పొదుపుగా వినియోగిస్తూ భవిష్యత్తు తరాలకు సహజ వనరులను అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఎల్ నినో ప్రభావంతో ఎండలు తీవ్రతరం కావడం, కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉండటంతో ప్రజలు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జలవనరుల్లో నీటి లభ్యత తగ్గే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి చుక్క నీటిని జాగ్రత్తగా వినియోగించాలని, నీటి వృథాను అరికట్టేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. తాగునీటిని ఇతర అవసరాలకు వృథా చేయవద్దు అని, నీటితోపాటు విద్యుత్ ను పొదుపుగా వినియోగించాలని తెలియజేశారు. అవసరమైనంత నీటినే వాడండి అతిగా వాడకండి, భవిష్యతు కాపాడండి. నీటి లీకేజీని సరిచేయండి, లీకేజీలను వెంటనే గుర్తించి పరిష్కరించండని పేర్కొన్నారు.



# పర్వేద గ్రామంలో అంబరాన్ని అంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు - ఆడపడుచుల నృత్యాలతో మార్మోగిన గ్రామం

**సర్పంచ్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలుబతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ సందడి చేసిన మహిళలు – పూలతో, పాటలతో సద్దుల బతుకమ్మకు ఘన వీడ్కోలుపర్వేద / శంకర్ పల్లి, అక్టోబర్ 18 ( దిశా పవర్ / ప్రతినిధి ):**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు శంకర్ పల్లి మండలం, పర్వేద గ్రామంలో అంబరాన్ని అంటాయి. గ్రామ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత ఘనంగా, కోలాహలంగా జరిగాయి.తొమ్మిది రోజుల పాటు తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగలో చివరి రోజు అయిన సద్దుల బతుకమ్మ రోజున పర్వేద గ్రామంలోని మహిళలంతా ఒకే చోట చేరి సంబరాలు జరుపుకున్నారు.గ్రామంలోని ప్రధాన కూడలి హనుమాన్ ఆలయం ప్రాంగణంలో మహిళలు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి పూలతో తయారు చేసిన బతుకమ్మలు చూడముచ్చటగా ఉన్నాయి. చిన్నారుల నుండి వృద్ధుల వరకు అందరూ సంప్రదాయ దుస్తుల్లో, బతుకమ్మల చుట్టూ వలయంగా చేరి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో, బంగారు బతుకమ్మ ఉయ్యాలో" అంటూ పాటలు పాడుతూ, కోలాటం ఆడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఆడపడుచుల కేరింతలు, చప్పట్లతో గ్రామమంతా మార్మోగిపోయింది.సర్పంచ్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో…గ్రామ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.సర్పంచ్ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ…"బతుకమ్మ పండుగ అనేది మన తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక. మన సంస్కృతిని, మన పూల వైభవాన్ని ప్రపంచానికి చాటే పండుగ. పర్వేద గ్రామంలో ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా మహిళలందరినీ ఒకే చోట చేర్చి ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. గ్రామంలోని ఆడపడుచులంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని బతుకమ్మ తల్లిని కోరుకుంటున్నాను" అని తెలిపారు.అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.ఈ వేడుకల్లో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,యువజన సంఘాల నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ యువత, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.





# కుక్కునూరు జడ్పీటీసీ బరిలో బొంతు కోమల

**టీడీపీ తరపున జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీకి సిద్ధం(దిశ పవర్ న్యూస్ కుక్కునూరు, అక్టోబర్ 18 )**స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కుక్కునూరు మండల జడ్పీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ తరఫున బొంతు కోమల పోటీ చేయనున్నట్లు సమాచారం.జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో మండలంలో రాజకీయ చర్చలు ఊపందుకుంటున్నాయి. తెలుగుదేశం పార్టీ తరపున బొంతు కోమల బరిలోకి దిగనున్నారనే విషయం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.మండల అభివృద్ధి, ప్రజా సమస్యలు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలకంగా నిలవనున్నాయి. ఎన్నికల షెడ్యూల్, పార్టీ అధికారిక ప్రకటన, అభ్యర్థిత్వానికి సంబంధించిన తదుపరి పరిణామాలపై స్థానికంగా ఆసక్తి నెలకొంది.



# బతుకమ్మ ఘాట్‌ను సందర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**గొల్లపెల్లి సర్పంచ్, ఉపసర్పంచ్‌లతో పాటు పాలకవర్గానికి అభినందనలుకాలభైరవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రిజగిత్యాల జిల్లా, అక్టోబర్ 18 దిశ పవర్ న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్‌ను రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఘాట్ వద్ద చేసిన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, బతుకమ్మ పండుగ కోసం చక్కటి ఏర్పాట్లు చేసిన గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌లతో పాటు పాలకవర్గ సభ్యులను అభినందించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, యువతులు ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడం అభినందనీయమని మంత్రి ప్రశంసించారు. పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘాట్ వద్ద తగిన సౌకర్యాలు కల్పించడం, పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా తీర్చిదిద్దడం పట్ల సర్పంచ్, ఉపసర్పంచ్‌లతో పాటు పాలకవర్గాన్ని అభినందించరు.అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శ్రీ కాలభైరవ సహిత స్వయంభు అష్టంబుజ దుర్గ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని పూజలు చేసిన మంత్రి, ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో ముడిపడిన సంప్రదాయాలకు ప్రతీక. పూలను పూజిస్తూ, సామూహికంగా బతుకమ్మ ఆడుతూ మహిళలు తమ సంస్కృతిని తరతరాలకు అందిస్తున్నారు. ఇలాంటి పండుగల సందర్భంగా గ్రామాల్లో ఘాట్‌లను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం గ్రామ పాలకవర్గాల బాధ్యతలో భాగంగా నిలుస్తుంది.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గొల్లపెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్‌ను సందర్శించి స్థానిక పాలకవర్గాన్ని అభినందించడం గ్రామ ప్రజల్లో సంతోషాన్ని కలిగించింది. అలాగే కాలభైరవ ఆలయంలో ఆలయ అర్చకులు రేవెల్లి తిరుపతి చారి,భాస్కరా చారి చే ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొంది అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.బతుకమ్మ సంబరాలకు ప్రోత్సాహం స్థానిక పాలకవర్గానికి మంత్రి అభినందనలు శ్రీ కాలభైరవ ఆలయంలో ప్రత్యేక పూజలతో గొల్లపెల్లి లో సందడి నెలకొంది మంత్రి అడ్లూరి మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు





# పెద్ద చింత కుంట ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు.నర్సాపూర్

**( పెద్దచింత కుంట ) దిశ పవర్ ) అక్టోబర్18:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ పండుగ ను ఆదివారం పెద్ద చింత కుంట తదితర గ్రామాలలో మహిళలు ఘనంగా జరుపుకున్నారు. రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో సద్దుల బతుకమ్మ వేడుకలు మహిళలు,యువతులు సంతోషంగా జరుపుకున్నారు.తంగేడు, గునుగు.బంతి చామంతి పూలతో బతుకమ్మలను అందంగా తయారు చేసి సంప్రదాయ దుస్తులు ధరించి మహిళలు,యువతులు ఒక్క చోటుకు చేరి బతుకమ్మ ఆట పాటలతో సందడి చేశారు.అనంతరం చెరువు, కుంటల లో బతుకమ్మను నిమజ్జనం చేశారు. బతుకమ్మ సంబరల్లో సర్పంచ్ శివకుమార్ ఉప సర్పంచ్ కు మరి అంజయ్య వార్డ్ సభ్యులు సక్ర నాయక్ రాజు మరియు వినాయక యూత్ సభ్యులు శంకరు శ్రీనివాస్ లక్ష్మణ్ సతీష్ రాజు మురళి నరేష్ మారియా గ్రామ పెద్దలు పాల్గొన్నారు



దిశ పవర్
నిజం మా బలం ప్రజలే మా శక్తి
TGTEL/25/A4348



## బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**రాయపర్తి, అక్టోబర్ 18 దిశ పవర్( దొంతరబోయిన అనిల్ ముదిరాజ్ )**






బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వేంకట్రాములు తెలిపారు, శనివారం సాయంత్రం రాజశ్రీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకట్రాములు రెండవ మహాసభల అనంతరం శనివారం 65 మందితో నూతన కమీటీని ఎన్నుకున్నట్లు తెలిపారు, నూతన కమీటీ జిల్లా అధ్యక్షుడుగా చిలుకల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గజవెల్లి అనంత - ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా చింతకింది కుమారస్వామి, కోశాధికారిగా చిట్యాల సువర్ణ లతో పాటు 18 మందిని ఉపాధ్యక్షులుగా, 19 మందిని సహయ కార్యదర్శులుగా సోషల్ మీడియా కన్వీనర్, అధికార ప్రతినిధులను, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు,

## పువ్వులను పూజించడం తెలంగాణ గొప్ప సంస్కృతి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ జగిత్యాల జిల్లా అక్టోబర్ 18 దిశ పవర్ న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)** తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు జగిత్యాల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆదివారం ఆట పాటలు, కోలాటాలతో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా ఎస్పీ హాజరై వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగ అని ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా, కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయి అని అన్నారు.ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తాము, కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయం ఒక తెలంగాణ లో మాత్రమే ఉందన్నారు. తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మ ని తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయి తెలిపారు. పోలీసు వారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు పోలీసు సిబ్బంది,వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతూ సాంప్రదాయ ఉత్సాహాన్ని పంచుకున్నారు. మహిళా పోలీస్ సిబ్బంది అందరూ రంగురంగుల చీరలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో వేడుకను జరిపారు. అలాగే అందంగా, సాంప్రదాయ శైలిలో బతుకమ్మలను రూపొందించిన వారికి ప్రత్యేక బహుమతులను ప్రదానం చేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ పురుషోత్తం రెడ్డి,ఇన్స్పెక్టర్లు మరియు ఎస్.ఐ లు మహిళా సిబ్బంది పాల్గొన్నారు.




## తిరుమలాయపల్లి గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**రాయపర్తి, అక్టోబర్ 18 దిశ పవర్( దొంతరబోయిన అనిల్ ముదిరాజ్ )**



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామంలో పలు కాలనీలో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా జరిగాయి, కాలనీకి చెందిన మహిళలు సంప్రదాయ చీరల్లో అందంగా ముస్తాబై పూలతో బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా గ్రామంలోని చెరువు కట్టపై బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలు వేస్తూ సంబరాలు జరుపుకున్నారు, మహిళలందరూ ఒక్కచోట చేరి పెద్ద బతుకమ్మలను మధ్యలో ఉంచి చుట్టూ తిరుగుతూ ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం ఒకరికొకరు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు, ఈ వేడుకల్లో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఆనందోత్సాహల మధ్య జరుపుకున్నారు,